Regd. No H/NL 18

ఏడ్విపతి 40 పైసలు

శుక్రవారం 3-1-75

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 47 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 1

కాసా +

దెంబామందు సేవించండి, ఆయాసము వెంటనే నివారణయగును. కఫ్ఫ్ ఫ్రీగా తెగిపోయి హాయిగా నుండును. ఇసినోఫీలియా కు బాలామంచిది. వ్యాధిని శాశ్వతముగా నివారించి శరీరమునకు బలముకలిగించు అత్యుత్తమ ఔషధము వెల: 200 మి లి రు 6-00

వి. యస్. శర్మా
రాయాజీపేట - నెల్లూరు

నెల్లూరు శ్రీ లీలామహల్ లో
3-1-75 శుక్రవారం నుండి
రోజూ 3 ఆటలు ఆదివారం 4 ఆటలు

HORROR OF
DRACULA

స్మశాన రక్తపిశాచి
క్రిష్టాఫర్ లీ నటించిన
గొప్ప డ్రాక్యులా చిత్రరాజము

# ఎందుకో ఇంత సంరంభం?

## చెన్నారెడ్డికి నెల్లూరులో పూలంగిసేవ!

ఉత్తరప్రదేశ్ గవర్నర్ డాక్టర్ చెన్నారెడ్డికి నెల్లూరు కార్యక్రమం ... నెల్లూరు మీదుగా పోవటం ... నెల్లూరుతో ఏ విధంగానూ సంబంధం ... ఆయన రాష్ట్రరాజకీయాల్లో ప్రముఖుడు. గవర్నరైనందుకు తీర్థయాత్ర ... చేస్తూ తిరుపతికి వస్తున్నాడు. ... చెన్నారెడ్డిని నెల్లూరుకు రప్పించి ... పట్టి పూలంగిసేవ జరిపి ... పంపడంలో రాజకీయ ... అంతరార్థమేమైనా వుందా అనే ... ఒక్కరిలోనూ కలిగింది. ... సన్మానానికి ఇంత సంరంభం దేనికు ... ప్రశ్న ప్రతివారినుండి వచ్చింది. ... సందర్భం, ఔచిత్యమైనా ... అనే మీమాంస తలెత్తింది.

ఈ విషయాన్ని ఇంతకు మించి తరిస్తే ఇబ్బందే! అందువల్ల అసలు విషయాని కొస్తాము.

మేగోరె పిలుపుమీద గవర్నరు డాక్టరు చెన్నారెడ్డి-ఆంధ్రమంత్రులు వెంకటరామ రెడ్డి, కేశవులు; ఎం.పి లు మల్లికార్జున, సుధాకరరావు వగైరా శిష్య ప్రశిష్య ప్రియ జన సమేతంగా- 2 తేదీ గూడూరుమీదుగా నెల్లూరు వచ్చారు. టవున్లో మూడు గంటలసేపుండి తిరుపతికి పోయారు. ఈ మూడు గంటల్లో వి. ఆర్. రంగడి దర్శనం చేయించారు; రోటరీఇన్నర్‌వీల్ వారి అంధ బాలబాలికల పాఠశాలను దమయంతమ్మ చూపించింది; తర్వాత కస్తూరి దేవి విద్యాలయంలో మేగోరె అపూర్వ సన్మాన సంరంభం. ఇది మేగోరె సన్మానం కాదు; ఆయన ఆధ్వర్యాన సన్మానసంఘం జరిపిన సన్మానంగా మనం పరిగణించాలి!

చెన్నారెడ్డిగారిలో కాస్త వయస్సు కన పడుతున్నదికాని; ఉత్సాహం, ఆవేశాల్లో వెలితేలేదు. వయసునుబట్టి కండువా భుజ మెక్కడం మినహా, మరేమార్పూ కనపడ లేదు. మాటామంతీ గవర్నరు చెన్నారెడ్డిది కాదు; తెలంగాణా నాయకుడు డాక్టరు చెన్నారెడ్డివే.

సన్మానసభను డాక్టరు బెజవాడ గోపాల రెడ్డి అధ్యక్షించారు. కలెక్టరు శ్రీ ప్రసాద రావు ఇంగ్లీషు స్వాగతం చెప్పారు. ఇక పూలమాలల వుత్సవం. వేడుక చూడవల సిందేకాని, చెప్పవలసిందికాదు. మేగోరె జాబితాలోని ఒక్కొకరి పేరు చదువుతుంటే, వారు వేదికెక్కి చెన్నారెడ్డి తోటి వేదికాలం కారులందరికీ పూలమాలలు వేశారు. కావలి సమితి కలికి యానాదిరెడ్డి ఇందులోనూ స్పెషల్! తిగేల్‌మనే సూపర్‌సైజు రోజా మాలలతో ఆహూతులందర్నీ ఆకర్షించాడు. ఆ మాలలమీద చెన్నారెడ్డిగారు కవిత్వమే చెప్పలేదుగాని; రాసి ఇందుకొసైనట్లు లేదు. కనీసం రెండు మూడు వందల మాలలైనా విలాసం, వినోదం కల్గించాయంటే, అది ఎంతపెద్ద సంరంభమో వూహించుకోవచ్చు. తర్వాత మేగోరె టి.వ. స్వాగత సన్మానపత్రం చదివాడు-మూసీ, పినాకిని, గోదావరులు మీ పేరు విన్నంతనే పులకించి నాట్యం చేస్తాయి - అనే అలంకారాతిశయ ప్రశంసలతో సోమశిల సంగతి మనవి చేశాడు. అధికారులు పోయి టి. వ. ఛేర్మన్లు నిర్వీర్యులైపోయి వున్నారని నిర్వే దించాడు.

చెన్నారెడ్డిగారి ప్రసంగంలో రెండు మూడు ముఖ్యమైన విషయాలున్నాయి. పంచవర్షప్రణాళికకు అసలు రూపమే ఏర్పడ లేదు; అంతా తిప్పిరాయాల్సివుంది; ఎవ్వ

—కొరవ 7 వ పేజీలో

### మంత్రి కేశవులు గురుభక్తి!

'డాక్టరుగారు చెప్పింది ప్రభుత్వా నికి ఆదేశమే' - నెల్లూరు అంధుల పాఠశాల సభలో మంత్రి కేశవులు గారి ఉవాచ.

డాక్టరంటే-యు.పి. గవర్నరు మర్రి చెన్నారెడ్డిగారు; ప్రభుత్వ మంటే - కేశవులు మంత్రిగావున్న ఆం.ప్ర. ప్రభుత్వం. కేశవులు చెన్నారెడ్డిగారి శిష్యపరమాణువు; ఆముద్రతోనే మంత్రి అయినవాడు. ఆ గురుభక్తి తనవరకే అయితే మంచిదే కాని, ప్రభుత్వమే ఆయన ఆదేశానుసారం నడుస్తుందనడం- వివరీతమే, విడ్డూరమే!

# పద్మావతీ

## గ్వాలియర్ కట్‌పీసెస్ & కో.,

(హోల్‌సేల్ అండ్ రీటైల్)

**16-1 ఉయ్యాలకాలవవీధి - ట్రంకురోడ్డు, నెల్లూరు.**

ఫోన్: PP 1156

GWALIOR SUITING సంక్రాంతి పండుగకు ప్రత్యేకరకములు

మావద్ద గ్వాలియర్ సూపర్ డాజిల్, బాబీ, క్రేప్, టాప్-డైడ్, ఫ్యాన్సీ, ఔరీవూల్, రాయల్ సూటింగ్స్, క్రేప్, ఫిల్‌మెంట్, జాకార్డ్, రాయల్ షర్టింగ్స్

మద్రాసురేట్లకన్నా తక్కువధరకు హోల్‌సేల్‌గాను, రీటైల్‌గాను విక్రయించబడును.

స్ట్రెచ్‌లాన్ సూటింగ్స్ అండ్ షర్టింగ్సుకు మా ప్రత్యేకత

విమల్ కంపెనీవారి జాకార్డ్ షర్టింగ్, స్ట్రెచ్‌లాన్ సూటింగ్స్ పలురకములు వున్నవి.

జమీన్ రైతు

శ్రీ ఆనంద మార్గశిర బహుళ షష్ఠి
3-1-1975 శుక్రవారం

## రాక, పోక

1974 పోతున్నది; 1975 వస్తున్నది. కాల చక్ర పరిభ్రమణానికి సరిఅంపుగా తప్ప, ఈ మార్పుకు మరో విశేషం లేదు. ఒక సంవత్సరం ఉద్ధరించేది లేదు, ఇంకో సంవత్సరం కూలదోసేదిలేదు. అన్నీ అన్నిగానే వున్నాయి!

1974 నరకప్రాయంగానే పూర్తయింది—అన్ని విధాలకూడా! రాజకీయ సంక్షోభాలు, రగడల సంగతి పోనీండి; ద్రవ్యోల్బణానికి పైపైకి ఎగిరిపోతున్న ధరలతో ప్రజలు 1974 లో కుమిలిపోయినట్లుగా గతంలో ఎన్నడూ ఎరుగరేమోననిపిస్తుంది. నిత్యావసరాలు, అందుబాటుకాని ధరలతో సామాన్య మధ్యతరగతి ప్రజలు దివాలాతీయగా, అస్వాతంత్ర్య ప్రభువుల దయతప్పి గలిగిన మహానుభావులు వ్యధ చెందిపోయారు. ప్రజల్లోని ఏ ఒక వర్గమూ శాంతి సంతోషాలను పొందలేకపోయారు.

కొత్తగా వచ్చిన 1975 అయినా కాస్త స్థిమితాన్ని ప్రసాదిస్తుందా అంటే ఆ ఆశ లేశమైనా వ్యక్తం కావడంలేదు. ఆహారపు కొరత అట్లానేవుంది; ధరలు ముందుచూపుగానే వున్నాయి; కొరతలు తీరేటట్లులేదు; ఆర్థిక మాంద్యం, రాజకీయ అశాంతి, నిరుద్యోగం అనివార్యంగానే కనపడుతుంది; ఎన్నికలు మధ్యలోనే నెత్తిన పడేట్లున్నాయి; ఎటుచూసినా నిరాశ, నిస్పృహలు తాండవిస్తున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి కొత్త సంవత్సరం కలకలంతో, కలవరంతో ప్రారంభమవుతున్నది. సాంఘిక న్యాయం పేరుతో భూపరిమితుల చట్టం కొత్త సంవత్సరం ప్రవేశపు మడియల్లోనే అమలుకు వస్తున్నది; రైతుల హృదయాల్లో అగ్నిపర్వతాలను రగుల్కొల్పుతున్నది. బలసినభూస్వాముల విషయం చింతలేదు; వారిపట్ల సానుభూతిలేదు. గానీ అంతోఇంతో ఆవేదనంతా ఈ చట్టంమూలంగా నాశనం కాబోయే మధ్యతరగతి రైతాంగానిదే! ఎంతోమంది భూమిని నమ్ముకున్నారు; కడుపునిండా తిండి తినక, సుఖాన్ని ఎరుగక, నికృష్టమైన జీవితాలు గడిపి, వచ్చిన ఆదాయాన్ని భూమిమీదనే పెట్టింది, తమబిడ్డల బంగారు భవిష్యత్తుకు కలలుగన్న రైతులెందరోవున్నారు. తమ కష్టార్జితాన్ని కాకులు గ్రద్దలు తన్నుకపోతుంటే వారి హృదయాలెంత క్షోభిస్తాయో! చట్టం అమలునాటికి తాను మైనర్లై, దిల్లగవ్య ఆస్తికి నోచుకోని అభాగ్య యువతీ యువకులెందరో తమ దురదృష్టానికి తమనుతాము ఎంతగా నిందించుకుంటారో, నిలువునా కుంగిపోతారో! ఏది వక్రించినా, సమాజం వెక్కిరించినా పసువుగా బ్రతకడానికి అంతోఇంతో స్వంతఆస్తి వున్నదనే కొండంత ఆశతో వుండే ఆడపడుచులు ఎట్లా గుండెలు బాదుకోవాలో! భూమివున్నది, ఫలసాయంమీద తీర్చుకోవచ్చుననే ధైర్యంతో అప్పులపాలైన అదృష్టహీనులు, అధికంగావున్న భూమి ప్రభుత్వం తీసుకోగా, పరిమితి భూమి ముక్కలకు సరిపోగా, గంజికి కూడా గతిలేక ఎంతగా అలమటించిపోతారో! దోపిడీ వర్గాలన్నిటినీ వదలి, తనబ్రతుకు తాను బ్రతుకుతూ సంఘానికి వుపకారం చేయడం తప్ప అపకారం చేయని రైతులమీద యింత విచక్షణా రహితంగా విరుచుకపడటం ఎటువంటి దుష్పరిణామాలకు దారితీస్తుందోగదా!

ఇటువంటి అనిశ్చిత, అయోమయ స్థితిలో ప్రవేశించిన 1975 నుండి మంచిని ఆశించగలమా? చూడాలి!

— —

# జనవాణి

## మంత్రాలు, స్తోత్రాలు తెలుగులోకి రావాలి!

మహా తన్న కాలం, వింతనే తోపాటు మనమూ మారకంలేదనడానికి చక్కటి ఉదాహరణ—పెళ్ళిళ్ళలో చదివే మంత్రాలు ఇంకా సంస్కృతంలో వుండటమే! ఇటు వధూవరులకుగానీ, అటు పురోహితులకుగానీ ఆ మంత్రాలర్థమౌతున్నాయా? పరమ పవిత్రమని చెప్పబడే వైవాహికబంధం అర్థంకాని మొక్కుబళ్ళతో ఎందుకారంభం కావాలి? ఆ సంస్కృత మంత్రాలను చక్కగా తెలుగులోకి తర్జుమా చేస్తే తెలుగింటపెళ్ళి తెలుగులో ఎంత ఆదరపూర్వకంగా వుంటుందోగదా! పవిత్రత అనేది మనస్సుకు సంబంధించిన ఒక భావన. అది తర్జుమాతో మైలపడేదైతే అందులో నిజమైన పవిత్రతలేదనాలి.

దేవాలయాల్లో పూజాపునస్కారాల్లో చదివే మంత్రాలు, స్తోత్రాలు సంస్కృత భాషలోనే ఎందుకుండాలి? దేవుడికి సంస్కృతం తప్ప మరోభాష రాదా? లేక సంస్కృతంలోనే ఆదేవుణ్ణారాధించాలనే నియమం ఎక్కడైనావుందా? తనకు అర్థమయ్యే భాషలో ఆదిమధ్యాంతరహితుణ్ణి ఆరాధిస్తే నష్టమేమిటి?

ఇది భాషాదురభిమానం కాదు. సంస్కృతం పట్ల ఏవగింపూ కాదు. సంస్కృతంలో విలువైన సాహిత్యముంది. బంగారం విలువైనదే; అయినా ఆకలి దప్పులు తీర్చే శక్తి దానికి లేదుకదా? పెట్రోలు ఖరీదైందే; కానీ దప్పిక తీర్చుకోడానికి పనికిరాదుకదా? ఉభయభాషాప్రవీణులు పెళ్ళిమంత్రాలను, దైవస్తోత్రాలను వాడుక భాషలోకి అనువదిస్తే ఆచారాల విలువ అందరికీ అర్థమయ్యే అవకాశముంది. తాను ఉచ్ఛరిస్తున్న మాటల అర్థం తనకే తెలియకపోతే, ఇక ఆ మంత్రాలెందుకు? ఈ అనువాదప్రయత్నం బ్రహ్మసమాజం వారు కొంతవరకు చేశారు. కానీ ఎక్కడో చెదురుమదురుగా తప్ప, విపులప్రచారం రాలేదు. అది విస్తృతంగా జరగాలి.

గూడూరు —పి. వి. ప్రభాకరరావు
ఎం.ఎ., ఎల్.ఎల్.బి.

★

## లక్ష్యమొక్కటే— మార్గాలూ ఏకంకావాలి!



ఇండియాలో కొత్త అమెరికా అంబాసిడర్ శ్రీ విలియం శాక్స్‌బి

హద్దుమీరిపోయిన అవినీతిని నిర్మూలించ[illegible]దానికి [illegible] బీహార్ ఉద్యమం ప్రారంభించారు. ఆయన అనుపమ త్యాగ[illegible], నిస్వార్థ ప్రజాసేవకుడు. ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని అంతం[illegible] పతనంచెయ్యడం సహించము; [illegible] ఎట్లాంటిదైనా [illegible] అనాలోచితంగా [illegible] అరాచకం సృష్టించడం [illegible]—ఇటువంటి మన ప్రధాని [illegible] దేశానికి అవసరమైననాయకులే. [illegible] ఇందిరాగాంధీ [illegible] నిరంతర కృషి [illegible] దేశానికి అవసరం. వారి ఐక్యతకోసం దేశం ఎదురుచూస్తోంది.

[illegible] సమస్యలు పరిష్కారం [illegible] సాగుతున్నంతవరకు [illegible] ప్రజాస్వామ్యం [illegible] ఉంటుంది. [illegible]

25% AND MORE DISCOUNT



On Renowned Mills.

AT

Chellarams

Sarees, Suitings, Shirtings and Dress Fabrics

are offered at unbelievably low prices.

Now is the time, rush and take advantage.



BLUE MOON TEX

183-KAPU STREET,

NELLORE

1276 — TELEPHONES — 1039

# చెప్పింది ఓపిగ్గా విన్నారు రంగారెడ్డి - అంతేనా?

ఆర్థిక మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి 'మునుకు పర్యటన' విపులంగా వివరంగా ముచ్చటించుకోవాలంటే స్థలాభావం గొంతులో పచ్చివెలక్కాయమాదిరి అడ్డు తగుల్తుంది. అట్లాగని కొండొకచో కుండను తెచ్చి ఉన్నట్లు మూడు ముక్కల్లో ముగించా లన్నా వీలుకాదు, న్యాయముకాదు. ఎవరో అల్లాటప్పా మంత్రియితే పరేఁకాని సాక్షాత్తూ ఆర్థికమంత్రాయె! ఆయన పర్యటన వల్ల కష్టనిష్ఠూరాలు కళ్ళారాచూచి, చెవులారా వినిపోవడానికాయె! మరి ముక్కస్యముక్క చెప్పుకోకపోతే ఎట్లా? కాబట్టి మధ్యేస్థంగా నైనా ముచ్చటించుకోవడం ధర్మం.

రంగారెడ్డిగారు వారంరోజులు జిల్లాలో విసుగూ విరామం లేకుండా తిరిగినా ఎందు వల్లనో మొహం మొత్తినట్లు మాత్రం లేదు. సాధారణంగా మంత్రుల పర్యటనలను గుప్పుమట్టించేది, వర్గవైషమ్యాలతో దుర్గంధ

భూయిష్ఠం చేసేది స్థానిక రాజకీయాలే! ఏవి రంగారెడ్డిగారి పర్యటనలో అంతవికారంగా, భయంకరంగా, జుగుప్సాకరంగా పైకి తేలకపోవడం — లోలోపల సేవనతంటేదు-హాయిగానే పుండింది. మంత్రిగారుకూడా పెట్టుగానుండి 'గంభీరరంగారెడ్డి' అనిపిం

## పర్యటన కొరవ

చారు. తానందరికీ చెందినవాణ్ణేపి చారు; ఎవరిపట్లా ప్రత్యేకాభిమానాలుకానీ, దురభి మానాలుకానీ లేనట్టుగానే, పదవికితగినట్లు గానే వ్యవహరించారు. పదవికి తగినట్లు—అని ఎందుకంటున్నామంటే, ఆర్థిక మంత్రిత్వం కత్తిమీద సాము వంటిది ఒకమాట తక్కువ, రెండైతే ఎక్కువ. అందుకే విదేశాల్లో మహామోజా కనబరు స్తారు ఆర్థిక మంత్రిత్వంపట్ల ఇప్పు ఇటీ

వల పుకదా అనే వర్ణనాయకుడికి. ఉప ప్రధాని పదవి ఇస్తానని ప్రధాని చికి అంటే, ఆయన అనుచరులు తీవ్రంగా అసంతృప్తిపడ్డారట అలంకారప్రాయమైన ఉపప్రధాన మంత్రిపదవెందుకు? ఇతోధిక మైన, ప్రతిష్ఠాకరమైన ఆర్థిక మంత్రిత్వం ఇవ్వాలన్నారట. అట్లావుంటుంది.

సరే, ఇక అసలు కథాక్రమంలోకి వద్దాం. 16 తేదీనుండి 18 దాకా జరిగిన ఏడు సమితుల పర్యటన విశేషాలు గత వారం చెప్పుకున్నాం.

19 ఉదయం 'జమీన్‌రైతు'ను పలక రించి, కోటకు వెళ్ళింది మంత్రి బృందం. సమితిరాజు చంద్రశేఖరరెడ్డి తన పంచా యితీ రాజ్యానుభవాలు గంటసేపు వల్లించి, తమ సమితికి ప్రభుత్వం 3 లక్షల గ్రాంటివ్వా లన్నాడు. ఎమ్మెల్యే శ్రీనివాసులరెడ్డి సినిమా పరిశ్రమాభివృద్ధి, థియేటర్లకు సహాయం



శ్రీహరికోట రాకెట్ కేంద్రంలో ప్రాజెక్టు ఆఫీసరు డాక్టర్ వై జనార్దనరావు గార్లుద్వారా చెప్తున్న వివరణను ఆసక్తితో వింటున్న మంత్రి రంగారెడ్డి; ప్రక్కన పార్లమెంటు సభ్యుడు పి పార్థసారథి

వగైరా విషయాలు ప్రస్తావించాడు. మంత్రి సినీసీమకు తగిన ప్రోత్సాహమిస్తున్నా మని, గ్రామప్రాంతాల్లో 'మినీథియేటర్' నిర్మాణాలకు ఆర్థికసాయమని అన్నారు.

గూడూరులో ఎల్లారెడ్డి శ్యామసుందర రెడ్డి ఆతిథ్యమిచ్చి, టౌనుహాలు నిర్మాణా నికి 4 లక్షలు సేకరించామని, మిగతా 3 లక్షలు ప్రభుత్వం యివ్వాలని కోరాడు. మంత్రిగారు 2 లక్షలిస్తామన్నారు. మైకా వ్యాపారుల పక్షాన డి. దశరథరామరెడ్డి మైకా గౌనగోలు పన్ను తొలగించాలని మంత్రిని కోరాడు. మా గూడూరు విశేషం కి వి రమణయ్యకూడా స్వగృహంలో మంత్రికి ఆతిథ్యమిచ్చాడు.

సమితి సమావేశంలో ఏ. సి ఆర్. గోపాలరెడ్డి రోడ్లు, నీటివసతుల అధ్వాన్న పరిస్థితి విన్నవించాడు. తర్వాత మోమి

డిలో ఎల్. ఐ. సి. డబ్బుతో హరిజనాదు లకు కట్టించిన 42 ఇళ్ళ 'భగవాన్ మహా వీర కాలనీ'కి మంత్రి రిబ్బను కత్తిరించారు.

అక్కణ్ణుంచి వెంకటగిరి. సమితిరాజు యాచేంద్ర వ్యవసాయానికి లాయకీ అయిన అడవిని పేదసాదలకివ్వాలని; పాతికేటి వెంకటస్వామిరెడ్డి చెరువుల మరమ్మతు జరి పించాలని కోరారు. రంగారెడ్డి 'కమిటీ' కాకుండా జనరల్‌గా చాలాకాలా వెనుకబడిన తనాన్ని గుర్తించామని అన్నారు. వెంకట స్వామిరెడ్డి భూమి తనఖా బ్యాంకుకు లీసు కెళ్ళి తన ఇబ్బందులు చెప్పుకున్నాడు.

ఏ రోజు పర్యటన ఆ రోజు ముగించు కుని, రాత్రికి రంచనుగా నెల్లూరు చేరుతుండిన మంత్రిగారు వెంకటగిరిలో మాత్రం నిద్ర చేశారు.

మర్నాడు 20 తేదీ సూళ్ళూరుపేట; ఇట్టెపూడి పేరారెడ్డి ఉదయం కడుపునిండా

పెట్టిన ఉపాహార విందు అరిగిపోయి, మధ్యాహ్న భోజనానికి కరకరలాడేదాకా మైక్ వదల్లేదు; సమితి సకలసమస్యలనూ ఏకరువుపెట్టాడు. ఆ పాఠం పూర్తయ్యేసరికి శ్రోతలకు శోష వచ్చినంత పనైనా, విషాదం జరక్కపోయినా, మంత్రిగారు మాత్రం సుద్దంగా మొత్తం మరచిపోయినట్లున్నారు. సూళ్ళూరుపేట కొక డిగ్రీకాలేజీ, కోటకొక స్త్రీల జూనియర్ కాలేజీ ప్రసాదించాలని నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి కోరాడు.

తర్వాత మంత్రి శ్రీహరికోట వెళ్ళారు. రాకెట్ కేంద్రం కలయదిరిగారు. ప్రాజెక్టు ఫీసరు వై. జనార్దనరావు 1978 లో శ్రీహరి కోటనుండి మొట్టమొదటి రాకెట్ ప్రయో గించ బోతున్నామన్నారు. సాయంకాలం మంత్రి సూళ్ళూరుపేటకు వచ్చి, 8 లక్షల రూపాయల ఖర్చుతో మంజూరైన పథకానికి



వలుకులో చెప్పలేని కనుపూరుకాల్వ దీనస్థితిని కులుకులో చూపుతున్నారు. వెంకటాచలంపతి రామిరెడ్డి దశరథరామరెడ్డి. మంత్రిగారుమాత్రం చలించినట్లు లేదు!

పునాదిరాయి వేశారు. అందులో 4 లక్షలు ఎల్. ఐ. సి. అప్పు, 2 లక్షలు పంచా యితీ, మిగతాది జి. ప. భరిస్తాయట. తర్వాత ఘనంగా సభ; మద్రాసునుండి పూలమాలలు ప్రవహించాయి! దీప ధూపాదులకు, రంగులతోరణాలకు కొదవే లేదు! మేగోరి ఆర్భాటించిన సభలో సమితి ఉపరాజు ఎం పోందురంగారెడ్డి, సర్పంచ్ అలసల వెంకటేశ్వర్లు వగైరాలు కూర గాయల మార్కెట్టు మొదలు చెరువుల మర మ్మత్తుదాకా రకరకాల కోరికలు పోర బట్టారు.

21 తేది మంత్రిలింగం చింతమూరు, ఉదయగిరి, ఆత్మకూరు సమితులు పిలిం చింది. ఉదయగిరి, ఆత్మకూర్లలో పెట్టి ఉప న్యాసాలగోడవేకాని, లక్ష్మి రామ్మ చింత మూరుది. చింతమూరు జనాభా 16 వేలు;

— కొరవ 9 వ పేజీలో



## షష్టిపూర్తి



తే 8-12-74 ది షష్ఠ్యబ్దపూర్తి మహోత్సవము జరుపుకొన్న మా అన్న, వదినెలు శ్రీ నందనవనం వెంకయ్యనాయుడు (హార్మోనిస్టు) శ్రీమతి వెంకమ్మగారలు. నూరుసంవత్సరములు ఆయురారోగ్యములతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని మా ఆశ.

నందనవనం రామయ్య, బ్రదర్సు - నెల్లూరు.

## జవహర్ భారతి - కావలి

ఈ నెల 5 తేది ఆదివారం ఉదయం 10 గంటలకు మా కళాశాల ఆవరణంలోని ఎం. ఎం. హాలులో ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల, విద్యార్థి సంరక్షకుల సంయుక్త సమావేశం జరుగుతుంది. కళాశాలలో వుత్పన్నమైన విద్యార్థుల క్రమశిక్షణారాహిత్యం మున్నగు విషయాలనుగూర్చి చర్చించి తగిననిర్ణయాలు తీసుకొనవలసివున్నది. కాబట్టి మా విద్యార్థుల తల్లిదండ్రులను, సంరక్షకులను ఆ సమావేశానికి హాజరు కావలసిందిగా కోరుతున్నాము.

మలిరెడ్డి పట్టాభిరామరెడ్డి
ప్రిన్సిపాల్.


# 1975 వచ్చింది!

నెల్లూరుకు
సూపర్ మార్కెట్
తెచ్చింది!

★

తేదీపై నిరీక్షించండి

★

పినాకిని
సూపర్ మార్కెట్
ట్రంకురోడ్డు - నెల్లూరు


# నెల్లూరు నలుచెరగుల్లో
## విమర్శకుడు

### రఘునాథ రెడ్డి

కేంద్రమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి 21 తేదీ వచ్చి, 22 దాకా వుంటారని అనధికారవార్త.

### ఆనం మంత్రి రాక

మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి 3 తేది రాత్రి నెల్లూరు వస్తున్నారు. 4 తేది వాకాడు, సాయంకాలం సిద్ధిపురం. 5 తేది సూరాయపాళెం, మాముడూరు, పల్లెగిళ్ళవల్లి, విరువూరు, మహమ్మదాపురం, కాటివత్రి తిరుగుతారు. 6 తేది ఉదయం హైదరాబాదు ప్రయాణం.

పునర్దర్శనం-12 తేది అట.

### లాకాలేజి ప్రిన్సిపాల్

లాకాలేజి ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ వి. బాలసుబ్రహ్మణ్యంగారు 30 తేది చార్జి తీసుకున్నారు. బాలసుబ్రహ్మణ్యం అఖండ మేధావి, పాలనాదక్షుడు. మద్రాసు లాకాలేజిలో చాలాకాలం క్రిమినల్ లా ప్రొఫెసరుగా వుండినారు. తర్వాత కొంతకాలం తిరుపతి యూనివర్శిటీలోను మధురై లాకాలేజిలోను పనిచేశారు. ఆయన స్వస్థలం కావలి. అంతటి అనుభవశాలి, సామ్యశీలి మన లాకాలేజి ప్రిన్సిపాల్‌గా రావడం శుభసూచకం.

### సిండికేట్ బ్యాంకులో దొంగతనం

సిండికేట్ బ్యాంకులో విచిత్రమైన దొంగతనం జరిగింది. బ్యాంకు మేనేజరు 10 వేల రూపాయలు క్యాషియర్‌వద్ద యిచ్చాడట. క్యాషియర్ ఆ మొత్తాన్ని పార్శిల్‌చేయడానికి కౌంటర్‌వద్ద పెట్టాడట. ఇంతలో ముగ్గురు వ్యక్తులు తటాలున వచ్చి 10 వేల రూపాయల కట్టను నొక్కి అప్పటంగా అవుపడని ఉడాయించారు. బ్యాంకువారు కండ్లెలుసుకునేలోగా వాళ్ళు అంతర్ధానమైపోయారు.

ఆ ముగ్గురిలో ఒక్కడుమాత్రం దొరికాడు మద్రాసు బస్టాండులో బస్సెక్కబోతుంటె బ్యాంకు వుద్యోగులు కనుక్కున్నారట. అక్కడకూడా 15 నిముషాలసేపు బస్సులమధ్య దాగుడుమూతలాడి ఉడికించి కానీ దొరకలేదట ఆ మనుషుడు. మనిషి దొరికాడేకానీ, డబ్బు వత్తాలేదు.

మిగతా యిద్దరికోసం గాలింపు జరుగుతున్నది. ముగ్గురూ మద్రాసీయులట.

బ్యాంకు దోపిళ్ళకుకూడా నెల్లూరు రంగస్థలమవుతూంది. ఇక పిస్తోళ్ళే కొరవ!

### గూడూరు విద్యార్థి దుర్మరణం

31 తేది సౌత్‌క్యాబిన్‌వద్ద రైల్వేలైన్లు దాటుతుండగా, ప్యాసింజరు బంపర్ దెబ్బ ప్రక్కకు త్రోసివేయబడి నలుగురు కాలేజి విద్యార్థులు గాయపడగా; అందులో ఇంటర్ విద్యార్థి డి. శ్రీహరిరెడ్డి (18) తర్వాత మరణించాడు. శ్రీహరిరెడ్డి మనుబోలు వాసి శ్రీ డి. గోపాలరెడ్డి ఏకైక పుత్రుడట.

రైల్వేలైన్లమీద నెల్లూరులోకూడా చావులెక్కువగా వున్నాయి. ఫెన్సింగ్ వేయడం అత్యవసరం.

### కనుమూరు స్టోరు

విలువైన స్టాక్ గుట్టుగుట్టుగా అధికార్లే పంచేసుకుంటున్నారని రభసగా వుంది. అధికార్ల పాలనకూడా అంతేనా!

### రాపూరు ఎరువులఫిర్యాదు

చెరువులో నీళ్ళులేక పోయినా మాగాణికి కాంప్లెక్స్ యిచ్చారు. హైబ్రిడ్ జొన్న వేస్తున్నా ఎరువులు సున్న. గత ఖరీఫ్‌లో సజ్జ కోతలు జరుగుతుంటె యూరియా పంచారు. ఇప్పుడు మిర్చి కాపుకు వచ్చినా యూరియా ఇవ్వలేదు. అలందరగావుంది ఎరువుల పంపకం. అదను తప్పి ఎరువులిస్తే మట్టిలోయోగంకాక ఏమవుతాయి? అంటున్నారు గుండవోలువాసి శ్రీ మలిరెడ్డి జయరామిరెడ్డి. డి.డి.ఏ. గారూ, చిత్తగించండి!

### మరణం

నెల్లూరు హోల్‌సేల్ ఓనర్స్ అసోసియేషన్ మాజీసెక్రెటరి శ్రీ అమాన పెద్దసుబ్బరామిరెడ్డి (58) 29 తేది గుండెపోటుతో హఠాత్తుగామరణించారు. వారికుటుంబానికి మా సానుభూతి.

### చాకలకొండ అరెస్టులు

ఏడు నిండు ప్రాణాలనాహుతి తీసుకున్న చాకలకొండ కులవైషమ్యాల, గ్రామకక్షల యుద్ధానికి సంబంధించి చాలామందిని అరెస్టుచేశారట. ఇంకా కొందరు దొరకాల్సివుంది.

### రమణకు సన్మానం

స్త్రీ పాత్ర ధారణలో స్థానం తర్వాత స్థానం సంపాదించిన నెల్లూరీయుడు శ్రీ రేకాల రమణకు 29 తేది టౌనుహాల్లో శ్రీ ఆర్. ఎల్. రెడ్డి అధ్యక్షతన ఘనసన్మానం జరిగింది. మేళతాళాల్తో, సామియానా అలంకరణలతో రమణకు స్వాగతించి, వేదమంత్రాల్తో ఆశీర్వదించి, సువర్ణసింహతలాటం బహూకరించారు. ఆ సన్మానసభ కూడా చాలా పెద్దదిగానే వుండింది.

### అంతర్కళాశాల పోటీలు

ఎస్. వి. యూనివర్శిటీ అంతర్కళాశాల బి జోన్ ఆటలపోటీలు 30 తేది నుండి 2 దాకా వి. ఆర్. కాలేజి మైదానంలో జరిగాయి. శ్రీ కాం. అధ్యక్షుడు శ్రీ ఆనం భక్తవత్సలరెడ్డి ప్రారంభించారు. ఈ జోనల్ పోటీల్లో నెల్లూరుజిల్లాలోని కాలేజీలు పాల్గొన్నాయి.

ఫుట్‌బాల్, టెన్నిస్, టేబిల్ టెన్నిస్‌ల్లో వి. ఆర్. కాలేజి; వాలీబాల్, బాడ్మింటన్, బాస్కెట్‌బాల్‌లో కావలి జవహర్ భారతి; క్రికెట్‌లో వెంకటగిరి విశ్వోదయ గెలుపొందాయి.

### నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| మొలగొలుకులు | పుట్టి | 1350-00 |
| మసూరి | | 1200-00 |
| దొంగనంబర్లు | | 1200-00 |

---

# సంస్మరణ



గతసంవత్సరం ఈ దినాన (3-1-74)
దివికేగిన
పూజనీయులైన
**సోమిరెడ్డి ఆదినారాయణరెడ్డి**
(అల్లీపురం)

## ప్రథమ వర్థంతి

సందర్భంలో వారిని సంస్మరిస్తూ వారి కీర్తిమూర్తికి
ప్రేమాంజలి ఘటిస్తున్నాము.

ఇట్లు
సోమిరెడ్డి చంద్రశేఖరరెడ్డి
సోమిరెడ్డి రాజగోపాలరెడ్డి
సోమిరెడ్డి రాధాకృష్ణారెడ్డి
—సోదరులు
సోమిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి
—కుమారుడు

తదితర కుటుంబ సభ్యులు.

## పెండ్లిండ్లు

★ ఆకాశవాణి శాఖలో ఉద్యోగుడు, అతి నిరాడంబరుడు, నెల్లూరు ఆకాశవాణి ఆఫీసరు శ్రీ వి. వి. ఆనంద శర్మ కుమార్తె డాక్టరు సుశీలకు; జిల్లా ట్రెజరీ ఆఫీసరు శ్రీ పిడూరు కామేశ్వరరావు కుమారుడు డాక్టరు మల్లికార్జునరావుకు 22 తేదీ నెల్లూరులో వివాహం జరిగింది.

★ జనార్దనరెడ్డి-పద్మనాభరెడ్డిగారలు స్వర్గీయుడైన తమ అన్న జయరామరెడ్డి కుమార్తె సౌభాగ్యవతి నారాయణమ్మను; కర్నూలుజిల్లా వాసి, ఎం. ఎస్‌సి. పట్టభద్రుడు ఆవుల వసంతగిరిరెడ్డికిచ్చి 19 తేది వాకాడులో వివాహం జరిపారు. నిరాడంబరతలో నేత్రోత్సవం చేసిన పెండ్లి ఇది.

★ బంగారానికి తావిచ్చి, అనన్యమైన మృదుస్వభావం అబ్బిన ఉత్తమ అధికారి, పి. డబ్ల్యు. డి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ పి. రంగారెడ్డి కుమార్తె సౌభాగ్యవతి సంధ్యకు (బి. ఎస్‌సి.); నార్తమోపూరు మిత్రుడు శ్రీ కొండ్రెడ్డి దశరథరామరెడ్డి కుమారుడు చిరంజీవి రంగారెడ్డి బి.ఎస్‌సి., ఎం. ఎ. కి 27 తేది టవున్‌హాలులో పరిణయం జరిగింది.

★ కలవకూరు (కె. వి. ఆర్.) సోదర ద్వితీయుడు, వున్నంతలో తెలియని సామ్యుడు శ్రీ సుబ్బారెడ్డి కుమారుడు, చిరంజీవి శ్రీనివాసులురెడ్డికి; పెమ్మరెడ్డి స్వర్గీయ వల్లపరెడ్డి వెంకటకృష్ణారెడ్డి కుమార్తె సౌభాగ్యవతి చంద్రకళకు 2వ తేది టవున్‌హాలులో కళ్యాణమహోత్సవం జరిగింది. కె. వి. ఆర్. ఆహూతులందరిని ఒక్కరిని వన్నిటి ఆప్యాయతతో స్వాగతించాడు.

★ సమన్వయమైన దార్శనికుడు అకౌంటెంటు, సహృదయుడు శ్రీ పి. రామనయ్య సోదరి సౌభాగ్యవతి వరలక్ష్మికి; అల్లూరు శ్రీ వి. వి. నరసయ్య కుమారుడు శ్రీ నాగభూషణంకు ఇటీవల నెల్లూరులో పెండ్లి జరిగింది.


SYLVANIA & LAXMAN LTD.

World Leaders in Lighting

క్రొత్త సంవత్సరానికి వెలుగు

సాటిలేని కాంతి

ఎక్కువ మన్నిక

'సిల్వానియా'

బల్బులు, ట్యూబులైట్లు

— నెల్లూరుజిల్లాకు ఆథరైజ్డు స్టాకిస్టులు —

జ్యోతి ఎలక్ట్రికల్ ఏజన్సీస్

15/203/2 బృందావనం - నెల్లూరు-1


## చెన్నారెడ్డి

(మొదటిపేజీకొరవ)

తద్వతుడో ఏమో. ఆ ప్రణాళికలో ఏది చేర్చబడిందో, ఏది చేర్చవలసిందో నేనేమీ వినలేదు–అన్నారు చెన్నారెడ్డి – సోమశిల ప్రాజెక్టుకి ఇది ఇవాలు! జి.వ. చేర్చన్న, సమితి అధ్యక్షుల అధికారాలు పెరగాలి; ఎన్నిక పద్ధతిలో మార్పురావాలి; పంచాయతీరాజ్య వ్యవస్థ కొనసాగాలి అని వెలిబుచ్చారు డాక్టరు చెన్నారెడ్డి. నెల్లూరు సన్మానానికి ముఖ్యుడైన చెన్నారెడ్డి-నెల్లూరు వాళ్ళు ఎప్పుడైనా లక్నోకు రావచ్చు; రాజభవనం గేట్లు తెరవబడి వుంటాయి; మీకు నేను స్వాగతం చెప్తాను; అయితే అందరూ ఒక్కసారి రైలెక్కి రాకండేం!–అన్నారు.

మొత్తానికి చెన్నారెడ్డి ని జీల్ చేసి పంపాడు మేగోర!

—


### బఱ్ఱె పోయింది

నల్లటి పూటిబఱ్ఱె, నాలుగుకాళ్ళతెలుపు, నడినెత్తిన తెల్లమచ్చ, తోకకొన తెలుపు, కొనలు ముందుకువచ్చిన కోలకొమ్ములు, నాలుగునెలల చూడి. షుమారు నాలుగడుగుల యెత్తు. దర్గామిట్టలో మేస్తుండి నాలుగు రోజుల క్రితం తప్పించుకొన్నది. పోలిడి తెలిపినవారికి బహుమానము.

సి. సి. సుబ్బరాయుడు,
303, ట్రంకురోడ్డు – నెల్లూరు.


### వాకాడు గ్రామపంచాయితీ పాట్ట టెండరు నోటీసు

గూడూరు తాలూకా, వాకాడు గ్రామ పంచాయితీ వారి విద్యుద్దీపములకు సామాను సరఫరా చేయుటకు తే 10-1-75 ది సాయంత్రము 3 గంటలవరకు వాకాడు గ్రామపంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారిచేత సీలు చేయబడిన టెండర్లు స్వీకరించబడును. మిగత వివరములు ఆఫీసు పని వేళలలో తెలుసుకొనవచ్చును. ముందుగా చెల్లించవలసిన ధరావత్తు రూ 30-00 లు.

కె. రామిరెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
వాకాడు గ్రామపంచాయితీ.



Ex : Proprietor for National Lodge, Welcome Hotel, Secretary for Nellore District Hotel's Association

### ఉత్తరక్రియలు

అమాస
పెద్ద సుబ్బరామరెడ్డిగారు
తే 29-12-74 ది
ఉదయం 6 గంటలకు
స్వర్గస్తులైరి

●

పెద్దకర్మ
8-1-75 తేది బుధవారం
మా గృహమున జరుపబడును
కావున
తెలుపడమైనది.

ఇట్లు,
సోదరుడు అమాస వెంకటసుబ్బారెడ్డి. తల్లి, భార్య, కుమార్తెలు.
కుమారులు ఎ. వి. రంగారెడ్డి, ఎం. ఎస్‌సి, ఎ. విజయభాస్కరరెడ్డి.
సోదరుని భార్య, కుమార్తె, కుమారులు ఎ. వి. సుధాకరరెడ్డి, బి. ఇ. (సివిల్),
ఎ. వి. శ్రీధర్‌రెడ్డి, బి. ఇ (సివిల్) ఎ. వి. రాజశేఖరరెడ్డి,బి. కాం.
ఎ. వి. సురేష్ రెడ్డి. మేనల్లుడు కె. పి. నరసింహారెడ్డి
బొమ్మావారివీధి – నెల్లూరు


క్రొత్తసంవత్సర శుభాకాంక్షలతో

# నవయుగ ఫైనాన్షియర్స్ ఫోన్ : 727

15/144 జేమ్సుగార్డన్, నెల్లూరు

మా బెనిఫిట్ సేవింగ్స్ స్కీములో సభ్యులుగాచేరి ఆకర్షణీయమైన

**136 బహుమతులు పొందండి.**

భాగస్తులు

1. శింగంశెట్టి కోటేశ్వరరావు
   రైస్ అండ్ జనరల్ మర్చెంట్–ఇన్సి ఫర్టిలైజర్స్, కావలి. ఫోన్ : 94
2. కొండూరు దశరథరామిరెడ్డి M.A.
   నవయుగ ఫర్టిలైజర్స్ - నెల్లూరు.
3. రేబూరు కృష్ణారెడ్డి
   చాముండేశ్వరీ ఫర్టిలైజర్స్ - నెల్లూరు, ఫోన్ : 1341.
4. కొంజేటి కిష్టయ్యచౌదరి
   నవయుగ ట్రేడర్స్ - నెల్లూరు, ఫోన్ : 1001
5. ఆమర్తులూరు నారాయణరావు
   నవయుగ ట్రేడర్స్ - నెల్లూరు, ఫోన్ : 1197
6. రేమూరు రామిరెడ్డి
   వ్యవసాయం - దంపూరు
7. నాగులపాటి రామమోహన్‌రెడ్డి
   వ్యవసాయం - కలిచెలపాలెం, ఫోన్ : 919.
8. కొండూరు ఆదిశేషారెడ్డి
   వ్యవసాయం - గంగపట్నం.
9. దబ్బల వెంకటరమణారెడ్డి
   వ్యవసాయం , దంపూరు.

నవయుగ ఫైనాన్షియర్స్‌లో మీ చిన్న మొత్తపు ఆదాయాలు పొదుపుచేసుకొని లాభపడండి.

నూతనసంవత్సర శుభాకాంక్షలతో

## సంక్రాంతి పండుగ సందర్భమున

స్ట్రెచ్‌లాన్ ప్యాంట్లు యింకా అనేక క్రొత్త రకాలు తగ్గిన ధరలకు వచ్చియున్నవి.

ఒకసారి విచ్చేయండి.

## శ్రీ వరలక్ష్మి క్లాత్ షో రూం.

ఫోన్ నెం 890.

ట్రంకురోడ్డు - నెల్లూరు.

డీలర్లు: బిన్నీ, మెట్టూరు.



వివిధరకముల వినూత్నమైన మేటిరకం నాజూకు వస్త్రములకు మోజునుపెంచే

## రూప్‌కళా

టెక్స్‌టైల్ షో రూమ్

జొన్నలగడ్డవారివీధి ట్రంకురోడ్డు - నెల్లూరు

క్రొత్తసంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ

పర్వదినాలకు పలురకాల వినూత్న వస్త్రాలు వచ్చియున్నాయి, సరసమైన ధరలకు లభించును.

**Specialists for :: Strechlan Pants**

100 మంది మెంబర్లుగల మా స్కీములో చేరి 15 రూపాయలతో 150 రూపాయలు గెలవండి



మంచి అవకాశం! సంక్రాంతి కానుకలు మించినదొరకదు!!

JIVAJEE FABRICS

## ఉచితం

పండుగ దినములలో మా షాపును దర్శించి

గాడ్రెజ్ పెద్దసైజు బీరువా

ఉచిత బహుమతి పొందండి

ఇంకనూ 10 కన్సొలేషన్ బహుమతులు కలవు.

16-12-74 నుండి

ప్రతి రు 50 ల బిల్లుతోనూ ఉచిత బహుమతి కూపను అడిగి తీసుకోండి.

ఇదిగాక ప్రతి బిల్లుతోనూ మేమిచ్చు అదనపు బహుమతి పొందండి!

## జియాజి సూటింగ్స్

అప్రూవ్డ్ షోరూమ్

అత్తితోట అగ్రహారం (ఎయిర్ కండిషన్డ్) ఫోన్ : 1204

"టియారా"

ట్రంకురోడ్డు నెల్లూరు.



సంక్రాంతి పండుగల సందర్భమున

గొప్ప అవకాశం! త్వరపడండి !!

అన్నిరకాల డి.సి.యం. వస్త్రాలపై

## 10% తగ్గింపు

23-12-74 నుండి 25-1-75 వరకు మాత్రమే

టెరికాట్ సూటింగ్స్, షర్టింగ్స్, అందమైన చీరలు, టవల్స్, కాటన్‌కోటింగ్స్, షర్టింగ్స్ ప్రింటెడ్‌పాప్లిన్స్, డ్రెస్‌మెటీరియల్స్ ఎన్నోరకాలు గలవు.

డి. సి. యం. అప్రూవ్డ్ షో రూం

ట్రంకురోడ్డు — నెల్లూరు.

Phone : 1204


Edited Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press 170 Thipparajuvari Street, Nellore A. P.